


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 135 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | వెల : 4/-




## అలాంటి ట్రాప్‌లో పడొద్దు

- ఇరాన్‌లో జాబ్ ఆఫర్లపై కేంద్రం వార్నింగ్
- భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.
- ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం
- పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి
- ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు.

# కాంగ్రెస్‌కు వరుస కష్టాలు




- గులాబీ సమస్యలే శ్రీరామరక్ష
- ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి
- దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ

హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కోంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్–1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్‌గా ఉంటోంది. రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది. తెలంగాణలో ూఅ, ూు, ఃఅ, ఇఃఅ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ. 8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఖఉ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరో వైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు , వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్ , జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ–ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది. దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో - మిగతా3లో

# ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ

- దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక టెక్నాలజీ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం .....
- ఫ్యాక్టరీలో ట్రయల్ రన్ విజయవంతం ..... సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్‌తో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ.....
- ఆయిల్ ఫామ్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుంది.........
- త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం..
- మంత్రి తుమ్మల .....



హైదరాబాద్

నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ తో ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. శనివారం నాడు అధికారులతో కలసి సిద్ధిపేట జిల్లా నర్మేట్ట లో ఆయిల్ ఫెడ్ 300 కోట్లతో నిర్మాణం చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించారు. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా - మిగతా3లో



## ఉగ్రవాద కుట్ర భగ్నం

- జమ్ముకశ్మీర్‌లో చైనా గ్రెనేడ్లు స్వాధీనం..
- పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం
- 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం
- సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం

# విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

- హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు
- 'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది
- ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు
- మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి
- విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది
- కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని
- కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని విస్మరించింది.



# మహిళలకు వడ్డీ లేని రుణాలు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ప్రణాళికతో ముందుకెళుతున్నాం
- సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటే అందరూ నవ్వారు
- మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం.
- హైదరాబాద్ లో 50,764





## రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా


- "విద్యా వ్యవస్థ పూర్తిగా దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లింది
- రేవంత్ రెడ్డికి ఢిల్లీకి వెళ్లడమే సరిపోతోంది
- శ్యామ్ పిట్రోడా ట్రైనింగ్ ఇవ్వడం వల్లే రాహుల్ గాంధీ అలా తయారయ్యారు



## మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

- ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా
- విజయ్ సంచలన వ్యాఖ్యలు
- ఎల్‌టీటీఇ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు
- "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు
- వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే..
- తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు.
- "మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం

# ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం




- ఆస్పత్రుల మాటొకటి... సర్కారీ మరొకటి
- ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.
- విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం

హైదరాబాద్

తెలంగాణలో 1400 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించడంతోపాటు ఆసుపత్రిలో సేవల ధరలు 20శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు సేవలు నిలివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు రోగులను అయోమయంలో పడేస్తున్నాయి. ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం - మిగతా3లో

## అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

- వీసా ఫీజుపై అమితాబ్ కాంత్
- "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్–1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది.
- భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది
- అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది"



## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

- సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం
- సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు
- 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా.
- లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరిక



# విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

గాంధీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు.

ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు



చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని

'భారతదేశంలో సామర్థ్యానికి ఎప్పుడూ కొరత లేదు. అయితే కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని విస్మరించింది. అందుకే స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నుండి ఏడు దశాబ్దాల తర్వాత కూడా భారతదేశం నిజంగా దక్కించుకోవలసినది సాధించలేకపోయింది. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి.. చాలా కాలం పాటు కాంగ్రెస్ దేశాన్ని లైసెన్స్ రాజ్‌లో బంధించి, ప్రపంచ మార్కెట్ల నుండి ఒంటరిగా ఉంచింది. తరువాత.. ప్రపంచీకరణ యుగం ప్రారంభమైనప్పుడు కాంగ్రెస్ కేవలం దిగుమతుల మార్గాన్ని అనుసరించింది. అప్పుడు కూడా వేల కోట్ల విలువైన కుంభకోణాలకు పాల్పడింది. ఇటువంటి విధానాలతో కాంగ్రెస్ మన దేశ యువతకు తీవ్ర హాని కలిగించింది' అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో 'సముద్ర సే సమృద్ధి' కార్యక్రమంలో పాల్గొన్నారు. గుజరాత్‌లో మౌలిక సదుపాయాలు, సముద్ర రంగాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టి రూ.34,200 కోట్లకు పైగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రధానమంత్రి భావ్‌నగర్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. 'నా పుట్టినరోజున శుభాకాంక్షలు పంపిన దేశవిదేశీయులందరికీ కృతజ్ఞతలు. విశ్వకర్మ జయంతి నుండి గాంధీ జయంతి వరకు, దేశవ్యాప్తంగా సేవా పఖ్వాడాను జరుపుకుంటున్నారు. గత మూడు రోజుల్లో సేవా పఖ్వాడా కింద పలు కార్యక్రమాలు జరిగాయి. గుజరాత్‌లో ఇప్పటివరకు రక్తదాన శిబిరాల్లో లక్ష మంది రక్తదానం చేశారు. అనేక నగరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో 30 వేలకు మించిన ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. నవరాత్రి పండుగ ప్రారంభం కానున్న సమయంలో నేను భావ్‌నగర్‌కు వచ్చాను. ఈసారి జీఎస్టీ తగ్గింపు కారణంగా మార్కెట్లు మరింత ఉత్సాహంగా ఉంటాయని భావిస్తున్నాను. ఈ పండుగ వాతావరణంలోమనం 'సముద్ర సే సమృద్ధి' పండుగను జరుపుకుంటున్నాం. నేడు భారతదేశం 'విశ్వబంధు' స్ఫూర్తితో ముందుకు సాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతర దేశాలపై ఆధారపడాల్సి రావడం. ఇదే మన అతిపెద్ద శత్రువు, ఈ శత్రువును మనం ఓడించాలి. విదేశాలపై ఆధారపడటం ఎంత ఎక్కువగా ఉంటే, దేశం అంతగా వైఫల్యం చెందుతుంది. . ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశం ఆత్మనిర్భర్ భారత్‌గా మారాలి' అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

కోలీవుడ్ అగ్ర నటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఎల్‌టీటీఈ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు గుప్పించాడాయన. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యలో ప్రభాకరన్ మాస్టర్ మైండ్ అన్న విషయం తెలిసిందే.

వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా విజయ్ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార యాత్రలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో శనివారం నాగపట్టణంలో జరిగిన టీవీకే ప్రచార సభలో విజయ్ భావోద్వేగంగా ప్రసంగించారు. "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు. వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే.. తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు. ఆయన(ప్రభాకరన్‌ను ఉద్దేశించి..) వాళ్లకు తల్లి లాంటి ప్రేమను పంచారు. శ్రీలంక తమిళుల కోసం మనం గొంతెత్తడం మన బాధ్యత" అని ప్రసంగించారు.

నాగపట్టణం శ్రీలంక సమీపంలో ఉండడం.. ఈళం తమిళుల సమస్య కారణంగా మత్స్యకారుల జీవనోపాధి తీవ్రంగా ప్రభావితం కావడం వల్ల విజయ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో మత్స్యకారుల సమస్యలపైనా ఆయన మాట్లాడారు. "మేం డీఎంకేలా ప్రభుత్వంలో సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం. ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా అని అన్నారు. మత్స్యకారుల జీవితాలు ఎంత ముఖ్యమో.. ఈలమ్ తమిళుల జీవితాలు కూడా మాకు అంతే ముఖ్యం అని అన్నారాయన.

అయితే శ్రీలంక తమిళులకు విజయ్ మద్దతు ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. శ్రీలంక అంతర్యుద్ధ (2008 చివరి నుంచి 2009 మే వరకు) సమయంలో ఉత్తర శ్రీలంకలోని ముల్లివాయ్క్కాల్ ప్రాంతంలో సైన్యం చేతిలో తమిళులు ఊచకోతకు గురికావడం తీవ్ర దుమారం రేపింది. దీనికి



నిరసగా చెన్నైలో జరిగిన నిరాహార దీక్ష కార్యక్రమంలో విజయ్ పాల్గొని శ్రీలంక తమిళులకు సంఘీభావం ప్రకటించారు. అయితే ఆ సమయంలో శ్రీలంక తమిళులకు మద్దతు ఇవ్వడం అంటే ఎల్‌టీటీఈకి మద్దతు ఇచ్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. కానీ.. గతంలో కరుణానిధి సహా తమిళనాడుకు చెందిన ఏ రాజకీయ నేత కూడా నేరుగా ప్రభాకరన్‌పై ఈ స్థాయిలో ప్రశంసలు గుప్పించిన దాఖలాలు లేవు. ప్రభాకరన్‌ను తాను ఉగ్రవాదిగా చూడడని.. అయితే ఈళం తమిళుల కోసం ఎల్‌టీటీఈ లక్ష్యాలు గొప్పవే అయినా.. ఆచరించే పద్ధతులు సరికావంటూ కరుణానిధి బహిరంగంగానే చెబుతుండేవారు. అలాంటి విజయ్ ఇప్పుడు బహిరంగంగా ప్రభాకరన్‌పై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.

**విజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రియాక్షన్**

విజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ స్పందిస్తూ.. ప్రభాకరన్ %బుజు% అధినేతగా, భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నిన వ్యక్తి అనే విషయం గుర్తుంచుకోవాలి. అలాంటి వ్యక్తిని పొగడటం భారత ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయడమే. పైగా ఎల్టీటీఈపై భారత ప్రభుత్వ నిషేధం ఉంది. అలాంటప్పుడు ఆ గ్రూప్ అధినేతను పొగడడం చట్టపరంగా, నైతికంగా అనుచితం అని మాణికం ఠాగూర్ అన్నారు.

**ఎల్‌టీటీఈ ప్రస్థానం**

(లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈళం) అనేది 1976లో స్థాపితమైన ఒక సాయుధ సంస్థ. శ్రీలంకలో స్వతంత్ర తమిళ ఈళం ప్రాంతం కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసింది. ఫలితంగా ఆ సంస్థకు, సైన్యానికి మధ్య జరిగిన అంతర్యుద్ధంలో వేలాది శరణార్థులుగా భారత్‌కు వచ్చారు. అయితే.. ఆ సమయంలో భారత ప్రధానిగా ఉన్న రాజీవ్ గాంధీ ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ (%ఖాఖిఖ%) పేరిట సైన్యాన్ని శ్రీలంకకు పంపించారు. మూడేళ్లపాటు అది ఆ సాయుధ సంస్థతో యుద్ధం చేసి 1990లో భారత్‌కు తిరిగి వచ్చేసింది. అయితే.. ఈ చర్యను ద్రోహంగా భావించిన ఎల్‌టీటీఈ ప్రతీకారం కోసం ఎదురు చూసింది.

1991లో శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన రాజీవ్ గాంధీ.. మానవ బాంబు జరిపిన ఆత్మాహుతి దాడిలో మరణించారు. ఈ ఘటన తర్వాత అప్పటి భారత ప్రభుత్వం ఎల్‌టీటీఈని నిషేధించింది. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు %బుజు% అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ మరియు ఆయన ఇంటెలిజెన్స్ చీఫ్ పొట్టు అమ్మన్ కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే.. రాజీవ్ గాంధీని తామే హతమార్చినట్లు ఎల్‌టీటీఈ ఏనాడూ అధికారికంగా ఒప్పుకోలేదు. అలాగని ఖండించనూ లేదు. చివరకు 2009లో శ్రీలంక సైన్యం చేతిలో ఎల్‌టీటీఈ ఓడిపోవడమే కాకుండా.. ఆ గ్రూప్ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ హతమయ్యారు. అప్పటితో %బుజు% అంతరించిపోయింది.

# అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

ఇంటర్నెట్‌డెస్క్: హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికాలో ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్‌కు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది" అని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**ట్రంప్ చర్యను ఖండిస్తోన్న యూఎస్ ప్రముఖులు..**

ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటుచేయడంలో సహాయపడిన అధిక



నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోంది.. యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి

హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుంది..అజయ్ భుటోరియా, జోబైడెన్ మాజీ సలహాదారు

ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ (%ఖూూ%) విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గు చూపకపోవచ్చని తెలుస్తోంది

## మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో దారుణం

ఇంఫాల్ : మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో దారుణం ఘటన వెలుగు చూసింది. అస్సాం రైఫిల్స్‌కు చెందిన వాహనంపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఇంఫాల్ నుంచి బిష్ణుపూర్‌కు శుక్రవారం సాయంత్రం పారామిలిటరీ దళాల 407 టాటా వాహనం బయల్దేరాయి. వారు ప్రయాణిస్తున్న వాహనం నంబోల్ సబెల్ లీకాయ్ ప్రాంతంలోకి రాగానే కొందరు గుర్తు తెలియని ముష్కరులు సైనికుల వాహనంపై కాల్పులు జరపడం స్టార్ట్ చేశారు. తమ దగ్గర ఉన్న తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ముష్కరుల దాడిలో సుమారు అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది అమరులయ్యారు. మరో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఇంఫాల్‌లోని రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్)కి తరలించారు. ప్రస్తుతం వారికి అక్కడ చికిత్స అందిస్తున్నారు. ఈ విషయాన్ని భారత సైన్యం ఒక అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించింది.అయితే ప్రస్తుతానికి, ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు. సైనికులపై ఈ దాడికి పాల్పడిన సాయుధ వ్యక్తులను పట్టుకోవడానికి ఆర్మీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు ఈ ఘటనపై మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా స్పందించారు. ఆయన ఈ దాడిని ఖండిస్తూ, విధి నిర్వహణలో మరణించిన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అలాంటి ట్రాప్‌లో పడొద్దు



ఇంటర్నెట్‌డెస్క్: ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశచూపి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. 'భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కల్పితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ హెచ్చరించారు.

**ఐరాసలో పాక్ సింధు జలాల ప్రస్తావన.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్**

ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమ్మిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు. ఉద్యోగం కోసం ఏజెంట్ల సాయంతో దిల్లీ మీదుగా ఆస్ట్రేలియాకు బయలుదేరిన యువకులను ఇరాన్‌లో ఓ ముఠా వారిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి పోలీసుల సాయంతో బందీలుగా ఉన్న యువకులను విడిపించారు.

## ఉగ్రవాద కుట్ర భగ్నం



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. చైనా గ్రెనేడ్లతోపాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాల కోసం తరలించేందుకు వాటిని అక్కడ దాచినట్లు భద్రతా సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు. సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను అడ్డుకున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, కశ్మీర్‌లోని ఏడు జిల్లాలైన శ్రీనగర్, బారాముల్లా, అనంత్‌నాగ్, కుప్వారా, హంద్వారా, పుల్వామా, షోపియాన్‌లో జమ్మూకశ్మీర్ పోలీసులు, కౌంటర్ ఇంటెలిజెన్స్ సిబ్బంది కలిసి సోదాలు నిర్వహించారు. ఉగ్రవాద నేరాలకు సంబంధించిన డిజిటల్ పరికరాలతోపాటు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

ఇప్పటికే అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్ వలసదారులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. కాగా వేల మంది సిరియన్ పౌరులు తాత్కాలిక రక్షణ హోదా కింద అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ వ్యాఖ్యానించారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.


# నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్..





**55 బైకులు..6ఆటోలు,2 బెల్ట్ షాపులు సీజ్..**
**కార్డన్ సెర్చ్ లో 300 మంది సిబ్బంది..**
**12 సెర్చ్ టీంలుగా ఏర్పడి తనిఖీలు..**
**రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ అన్నారు.సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శనివారం వేకువజాము నుంచి వెళ్లనివ్వకుండా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని హసన్ నగర్,ఇంద్ర నగర్ ప్రాంతాలలో పోలీసులు నిఘా పెట్టారు.కార్డెన్ సెర్చ్ నిర్వ హించి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.మొత్తం 300 మంది సిబ్బంది పాల్గొనగా 12 సెర్చ్ టీంలతో పాటు 5 ప్రధాన అర్ధ్వదారులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు.ఈ తనిఖీలలో 55 ద్విచక్ర వాహనాలు,అందులో సరైన పత్రాలు లేని 16 వాహనాలు,నెంబర్ ప్లేట్స్ లేకుండా 35 నడుస్తూన్న వాహనాలు సరైన పత్రాలు లేని 6 ఆటోలు,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. 2 బెల్టుషాపుల్లో తనిఖీలు చేసి మద్యం సీజ్ చేశారు. 2 హుక్కా సెంటర్లు,గ్యాస్ ఫిల్లింగ్ రీఫిల్ సెంటర్ లపై దాడులు చేసారు.చెక్ పోస్ట్,ల వద్ద వాహనాలను పరిశీలించగా చలానాలు తిరుగుతున్న వాహ నాలను గుర్తించి చలనాలు కట్టించారు. 475 మంది వ్యక్తుల ఆధార్ కార్డులను పరిశీలించగా అందులో 27 మంది పక్క రాష్ట్రలకు సంబంధించిన వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు .ఆరుగురు రౌడీషీటర్ల ఇళ్లలోకి వెళ్లి సత్ప్రవర్తనతో మెలగాలని పాత నేరస్తులకు సూచించారు.వారి కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపా రు. గంజాయి,డ్రగ్స్ సరఫరా వంటివి దృష్టికి వస్తే వెంటనే డయల్ 100ను సంప్రదించా లని,లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




చేయాలని,సమాచారం అందించిన వారి వివరా లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమత్తం చేయ డమే అన్నారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నా రు.కార్డెన్ సెర్చ్ లో అదనపు డీసీపీ ఏఎస్ రావు,ఎసిపి శ్రీనివాస్,సిఐలు నాగేశ్వరరావు క్యాస్ట్రో నరేందర్,డిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# స్టాండర్ డైజేషన్ సమావేశానికి ముందే సింగరేణి లాభాలను ప్రకటించాలి

**ఈనెల 23వ తారీకున సింగరేణి కార్మికులకు దసరా అడ్వాన్స్..**
**సిఐటియు నాయకులు**

**మందమర్రి,సెప్టెంబర్20(సూర్యరేఖ)** స్టాండర్ డైజేషన్ సమావేశానికి ముందే సింగరేణిలో లాభాలను ప్రకటించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వేజ్ బోర్డు మెంబర్ మంద నరసింహా రావు, ఆలిండియా కోల్ వర్కర్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్,లు శనివారం ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .ఈనెల 23వ తారీకున సింగరేణి కార్మికులకు దసరా అడ్వాన్స్ ఇవ్వటానికి సింగరేణి ఆమోదం లభించిందని తెలిపారు.ఈనెల 22న కోల్ ఇండియాలో జరగనున్న స్టాండర్ డైజేషన్ సమా వేశంలో పిఎల్ ఆర్ కు బోనస్ సంబంధించిన చర్చ జరగనున్న నేపథ్యంలో ఈ సమావేశంలో కోల్ ఇండియా సింగరేణికి సంబంధించిన లాభాలు తెలియజేసిన తరువాతనే బోనస్ పై చర్చ జరగాలని,ఇప్పటికే కోల్ ఇండియా తనకు వచ్చిన



లాభాలను ప్రకటించగా,సింగరేణి యాజమాన్యం మాత్రం ఇప్పటివరకు లాభాలను ప్రకటించలేదనీ ఈ సమావేశానికి ముందే సింగరేణిలో లాభాలను సింగరేణి యాజమాన్యం ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,అలా ప్రకటించకుండా ఈ సమావేశంలో హాజరు కావడం సరైనది కాదని



అన్నారు.యాజమాన్యం 22న జరిగే సమావేశానికి ముందే సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను తెలుపాలని డిమాండ్ చేశారు.అలాగే అన్ని యూనియన్లు డిమాండ్ చేసిన మేరకు దసరా సెలవు మార్పుపై యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు.

# చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దు

**వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి..**
**అరాంఘర్ లో పర్యటించిన సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**
**ఇబ్బందులకుగురి చేయొద్దని ట్రాఫిక్,అధికారులకు సూచన..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం పనిచేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.పేద ప్రజలు తమ జీవనోపాధి కోసమే వ్యాపారాలను చేసుకుంటార ని,అలాంటి వారిని ఇబ్బందులు పెట్టవద్దని ఆయన అధికారులను సూచించారు. ఆరాంఘర్ చౌరస్తాలో ఎన్నో సంవత్సరాలుగా చిన్నచిన్న



వ్యాపారాలను చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్నారంటూ ట్రాఫిక్ పోలీసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. శనివారం తమను ఆదుకోవాలని వారు ఎమ్మెల్యేను కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అరాంఘర్ చౌరస్తాలో పర్యటించారు.వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన సావధా నంగా విని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయనకు వారి సమస్యలను వివరించారు. వ్యాపారులు చాలాకాలంగా అక్కడ వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు.ఇటీవల కాలంలో అధి కారులు,ట్రాఫిక్ పోలీసులు వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేయొద్ద ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు ట్రాఫిక్ పోలీసులకు సూచించారు.అయితే వ్యాపా రులు కూడా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఫుట్ పాతుల ఆక్రమించకుండా వెనుక వైపు వ్యాపారాలు నిర్వహించుకోవాలని వారికి తెలిపారు.నిరుపేదలై న ఫుట్ పాత్ వ్యాపారులను ఇబ్బందులు పెట్టడం అధికారులు మానుకోవాలని పరోక్షంగా



హెచ్చరించారు పోలీసు అధికారులు చేసే సూచనలు పాటించాలని,వారికి ఇబ్బందులు



కలిగేలా పనులు చేయొద్దని ఎమ్మెల్యే వారికి వివరించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి,రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## 72 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లు స్వాదినం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్20(సూర్యరేఖ)**ఎక్సయిజ్ సుప్రెండెంట్ సూచనలతో మేరకు డి.టి.ఎఫ్ హైదరాబాద్ బృందం,ధూల్‌పేట్ ఎక్సయిజ్ బృందం నాంపల్లి బేగంబజర్ జిన్సీ చోహర్వి ప్రాంతంలో నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఓ ఇంటి పై దాడి చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుండి 25 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం బాటిళ్లు,46డ్యూటీ చెల్లించిన బాటిళ్లు మొత్తం 71 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.తదుపరి చర్యల నిమిత్తం నిందితుడిని,స్వాధీనం చేసుకున్న మద్యం,కేసు పత్రాలను ధూల్‌పేట్ ఎక్సయిజ్ ఎస్‌హెచ్ఓ గోపాల్ కు అప్పగించారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలి..



**మందమర్రి,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారు త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రభుత్వం అందించే డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ కోరారు. చిర్రకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన దుర్గం తారకు చెందిన ఇంటికి స్లాబ్ పూర్తయిన సందర్భంగా హౌసింగ్ ఏఈ జోష్నా మూడవ బిల్లు మంజూరు కొరకు శనివారం ఫోటోలు తీసి ఉన్నత స్థాయి అధికారులకు పంపించారు.ఈ సందర్భంగా గందె రాంచందర్ మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా పేదలకు నిర్మించి ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల అభ్యున్నతికి పాటుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నరేష్ జన్మదిన వేడుకలు..

**పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఎస్. వెంకటేష్**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ నాయకుడు నరేష్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని డివిజన్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.శనివారం నాయకుడు నరేష్ జన్మదిన పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ..నరేష్ నిరంతరం ప్రజాసేవ కోసం పరితపిస్తూ పనిచేస్తారని అన్నారు.ఆయన నిరంతరం ప్రజల్లో ఉంటూ ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైన వాటి పరిష్కారానికి చొరవ చూపుతారని వ్యాఖ్యానించారు.అలాంటి నాయకునికి జన్మదిన శు భాకాంక్షలు తెలపడంతో పాటు ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.నరేష్ ఇదే ఉత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలను పార్టీ తరపున నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజేష్ యాదవ్,గుమ్మడి కుమార్, మాచర్ల చిరంజీవి,విద్యార్థి విభాగం అధ్యక్షులు మధుచారి జగన్, సునీల్ రాజ్ కుమార్,కాంతు,సురేష్,రవీందర్ యాదవ్,నరేష్ యాదవ్, మహేష్ అశోక్ కుమార్,పోతురాజు రమేష్,రాజేష్,రిషి,బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ సంబురాలు





**తెలంగాణ పండుగలలో ముఖ్యమైనది బతుకమ్మ పండుగ**
**ప్రిన్సిపాల్ ఎం.రమేష్**

**మందమర్రి,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ పండగ వేడుకలను మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగు రంగుల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలకంరించి బతుకమ్మలను ఒక చోట పేర్చి సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేస్తూ వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయంలో ఒకటియైన పండుగ బతుకమ్మ పండుగని,పండుగ విశిష్టత విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించామని తెలిపారు.పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులు అమ్మవారి,వేశాధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థినిలు బతుకమ్మ పాటలపై నృత్యం చేస్తూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యత సాంస్కృతిక రూపంలో కోలాటం,బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ నూతన ఉత్తేజాన్ని నింపారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.రమేష్,పాఠశాల డీన్ నాగేశ్వరరావు సి బ్యాచ్ ఇంచార్జ్ లావణ్య,ప్రైమరీ,ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత,తిరుమల,ఉపాధ్యాయ బృందం,పిఈటి శివాని,నృత్య గురువు సునార్కర్ రాంబాబు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణ దిశగా ప్రభుత్వం చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సెప్టెంబర్20(సూర్యరేఖ)** క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యంతో టి.బి.వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్,లతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో టి.బి వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ప్రధానమంత్రి టి.బి.ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.టి.బి వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారు 350 పోషకాహార కిట్లను అందించడం అభినందనీయమని తెలిపారు.ఈ కిట్ల ద్వారా మందులతో పాటు పోషక ఆహారం,వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల,వ్యాధి నుండి కోలుకోవడం



జరుగుతుందని,వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు.వ్యాధిగ్రస్తులు 3 నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని,మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు.జిల్లాలో 797 పాజిటివ్ కేసులు ఉన్నాయని,వ్యాధిగ్రస్తుల వివరాలను నిక్షయ మిత్ర పోర్టల్ లో నమోదు చేయాలని,తద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 10 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.మిగతా కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వ్యాధిగ్రస్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా.వెంకట శ్రీధర్, సంస్థ ప్రతినిధులు,టి.బి.సమన్వయకర్త సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వివేకవర్ధిని డిగ్రీ పీజీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





**వోల చందమామ బతుకమ్మ పాట ఆవిష్కరణ..**

**మంచిర్యాల,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలను వివేకవర్ధిని డిగ్రీ పీజీ కళాశాలలో విద్యార్థినిలు సంప్రదాయ రీతిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.శనివారం కళాశాల ప్రాంగణంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగు రంగుల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలకంరించి బతుకమ్మలను ఒక చోట పేర్చి సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేస్తూ వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ... విద్యతో పాటు సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలెపి విదంగా ప్రతి సంవత్సరం ముందస్తు బతుకమ్మ సంబరాలను కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు.కళాశాల కరస్పాండెంట్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి కి ప్రత్యేకగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు ప్రజలు విద్యార్థులు నూతన ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు.పూల పండుగ బతుకమ్మ పండుగ అని ప్రపంచంలోనే పూవులనే దేవతగా భావించి జరుపుకునే గొప్ప పండగ బతుకమ్మ పండగ అని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాన్ని ఔన్నత్యాన్నిచాటి చెబుతుందని ఆడపడుచులందరూ కలిసి జరుపుకునే గొప్ప పండుగ అన్నారు.జిల్లాలో ప్రతి ఒక్కరూ సద్దుల బతుకమ్మను,దసరాను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు.అనతరం కళాశాల విద్యార్థులు,సురేష్ నరేడ్ల ఆద్వర్యంలో నిర్మించిన వోల చందమామ బతుకమ్మ పాటను డాక్టర్ భవాని,విద్యార్థులు చేతులమీదుగా డైరెక్టర్ కొరి యోగ్రాఫర్ సునార్కర్ రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షరీనా,పవిత్ర, శ్రీలేఖ,చైతన్య, చిరంజీవి సమీర్ సతీష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు..

**పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగపుత్ర**



**కామారెడ్డి,సెప్టెంబర్20 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ప్రజలకు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ గంగపుత్ర బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు ఆదివారం నుండి ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దుల బతుకమ్మ పండుగ పల్లెలు పట్టణాల్లో మహిళలు పిల్లాపాపలతో ఆనందోత్సవాలం మధ్య పండగ జరుపుకోవాలని ఆమె పేర్కొన్నారు. కష్టాల నుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని ప్రకృతి మాత బతుకమ్మను ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. మహిళలంతా సంతోషంగా పండగ జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ మహిళల జీవితాల్లో వెలుగు నింపాలని ఆమె పేర్కొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి వేధింపులకు పారిశుద్ధ్య కార్మికురాలు ఆత్మహత్యాయత్నం..



**నిజాంపేట,సెప్టెంబర్20 (సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన కొమ్మాట ఇందిరా నిజాంపేట గ్రామపంచాయతీలో గత 12 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తుంది. గత మూడు నెలల నుంచి జీతాలు చెల్లించే విషయంలో పంచాయతీ కార్యదర్శి నర్సింలు ఇందిరాను ఇబ్బందులకు గురి చేస్తూ జీతం డబ్బులు ఇవ్వడం లేదు. దీంతో మనస్థాపంకు చెందిన ఇందిరా శనివారం సాయంత్రం సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది.ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఇందిరా,ను చికిత్స నిమిత్తం నార్సింగి దావఖానకు తరలించారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు..



**మందమర్రి,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి పెన్కాక్ సిలట్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సారా తస్నీం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన విద్యార్థుల వివరాలు జూనియర్ కేటగిరి-50 కిలోల విభాగంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మణిదీప్,55 కిలోల విభాగంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి కార్తికేయ ఎంపికైనట్టు తెలిపారు.ప్రిన్సిపాల్ సార తస్నీమ్ మాట్లాడుతూ... ఆదర్శ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తున్నామని,ఒక విద్యార్థి మానసిక శారీరిక స్థితి అనేది క్రీడల వల్ల అభివృద్ధి చెందుతుందని,ఇలాంటి క్రీడల వల్ల భవిష్యత్తులో వారికి ఉన్నత విద్య అభ్యసించడానికి ఉద్యోగాలకు పని చేస్తుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోచ్ రంగు శ్రీనివాస్ పిడి చిన్నక్క, తదితరులు పాల్గొన్నారు.

## వెకిలి చేష్టలు చేస్తున్న ఏడుగురు ఆకతాయిలను పట్టుకున్న షిటీమ్..

**షిటీమ్ డెకాయ్ ఆపరేషన్**



**మంచిర్యాల,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్న ఏడుగురు ఆకతాయిలను మంచిర్యాల జిల్లా షిటీమ్ పట్టుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డు, కాలేజీ రోడ్డు బస్టాండ్ పరిసర ప్రాంతాలలో పాఠశాలలు కళాశాలలు ముగిసిన అనంతరం బయటకు వెళ్ళే విద్యార్థినుల పట్ల వెకిలి చేష్టలు చేస్తున్న ఏడుగురు ఆకతాయిలను మంచిర్యాల షిటీమ్ సిబ్బంది డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి శనివారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగిందని మంచిర్యాల షిటీమ్ ఎస్సై ఉషారాణి తెలిపారు.ఎవరైనా విద్యార్థినులను ఆకతాయిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే డయల్ 100,రామగుండం షీటీం నెంబర్ 6303923700, కాల్ చేయాలని,లేని పక్షంలో వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చునని తెలిపారు.

# న్యూజేన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 20 (సూర్యరేఖ)**కార్వాన్ తాళ్ళగడ్డ పరిధిలోని శారధానగర్ కాలనీ సర్కిల్ శివభాగ్ లోని న్యూజేన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ కాపూరి స్వేతా పర్యవేక్షణలో పాఠశాల ప్రాంతంలో దుర్గామాత నవరాత్రులు,దసరా బతుకమ్మ పండుగను పురస్కరించుకొని విద్యార్థినులతో పాటు ఉపాధ్యాయినులు కలసి తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ సంభరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్(ట్రస్మా) ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు,పాఠశాల కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి హాజరైవేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గామాత నవరాత్రులను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థినులు అమ్మవార్ల వేషధారణలతో అలరించారు. రంగురంగుల పూలు సేకరించి బతుకమ్మలను పేర్చి పండుగ విషిష్టతలను ప్రాముఖ్యతలను చాటి చేప్పే విదంగా చిన్నారులు సాంప్రదాయ వేశ ధారణలతో నృత్యాలను నిర్వస్తూ,ఆటపాటలతో ఆనందోత్సహాల నడుమ ఉత్సాహంతో బతుకమ్మ సంభరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉపాధ్యాయినులు తారతమ్య, లేకుండా బతుకమ్మ సంభరాలలో మునిగితేలారు.

# అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం






**స్వరూప్ నగర్ కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ స్వరూప్ నగర్ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నానని కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడు తున్నట్టుగా చెప్పారు. శనివారం ఉప్పల్ డివిజన్లో ని స్వరూప్ నగర్ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్య లను రజిత పరమేశ్వర్ రెడ్డి తెలుసుకున్నారు. స్వరూప్ నగర్ కాలనీలో ఎదుర్కొంటున్నా సమస్యలను సంక్షేమ సంఘం ప్రతినిధులు రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి ప్రధాన తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆమెను కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు. స్వరూప్ నగర్ కాలనీలో సిసి రోడ్డుతో పాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కా రానికి ప్రతిపాద నలు సిద్ధంచేయాలనీ ఆమె అధికారులను ఆదేశించారు. స్వరూప్ నగర్ కాల నీలో సిసి రోడ్డుతోపాటు డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మంద ముల పరమేశ్వర్ రెడ్డి,ఈ.ఈ.హరిలాల్, హెచ్ ఎండబ్ల్యూఎస్ అధికారి సత్యనారాయణ డి.ఈ. వెన్నెలగౌడ్,డిఈ చందన,ఏ.ఈ.రాజ్ కుమార్, స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,వెంకటేశ్వర రెడ్డి,సిద్దేశ్వర్ రావు,పిసాటి అంజి రెడ్డి,మోదుగు మోహన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి అమరేందర్ సంతోష్ సత్యనారాయణ నరేష్ జ్ఞానేశ్వర్ గుప్తా,ఆనంద్ ప్రభు,భాస్కర్రెడ్డి,పూజారి హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల సమగ్రాభివృద్దే ప్రజాపాలన ప్రధమ లక్ష్యం







**గ్రేటర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ భవానినగర్ కాలనీ బస్తీ బాట కార్యక్రమంలో ప్రధాన సమస్యగా ఉన్న బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం..**

**ఉప్పల్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని భవానినగర్ కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న బాక్స్ డ్రైన్ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. గత మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి వదిలేసిన బాక్స్ డ్రైన్ పనిని ప్రారంభించాలని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ ని ఈనెల 16వ తేదీన భవానినగర్ కాలనీ వాసులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం అవ్వడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాబా,నిర్మలదేవి,శ్రీమన్నారాయణ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ సీనియర్ నాయకులు కె.సురేష్ గౌడ్, కె.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విఘేశ్వరా పాఠశాలలో తెలంగాణ సంస్కృతీ ఉట్టి పడేలా బతుకమ్మ సంభరాలు..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ యందలి లక్ష్మినర్సిహ్మనగర్ ప్రాంతంలోని విఘేశ్వరా ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ జయశ్రీ ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలను పురష్కరించుకుని తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టి పడేలా పాఠశాల ఉపాధ్యాయినులు,విద్యార్థినిలు ఆటపాటలతో బతుకమ్మ సంభరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ట్రాస్మా రాష్ట్ర ప్రతినిధి,పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య పాల్గోని సాంప్రదాయరీతిలో బతుకమ్మ వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్భం గా గాలయ్య మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు సంజు ఆఫ్సా,హారిక రెడ్డి,ఆశియా,నైలా,హేమ,లావణ్య,తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచాలి..

**నాచారం వార్డు కార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీ ఎస్,విఎచ్ పిఎస్ మహా ధర్నా..**



**ఉప్పల్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** ఎమ్మార్పీఎస్,వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి,చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి,కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శనివారం నాచారం మున్సిపల్ కార్యాలయం ముందు మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి కోరిపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వికలాంగులకు,పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం వయిస్తే, ప్రభుత్వంపై పోరాటం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కేశవులు,ఎమ్మార్పీఎస్ ఉప్పల్ కోఆర్డినేటర్ ఏర్పుల నాగరాజు,నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీమూర్తి,నాగరాజు,కోరపాక యోగేష్, సునీల్,విహెచ్పిఎస్ అనిల్, సుమన్ సైదులు,కిషన్, సోమయ్య,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ చిన్న చెరువులో బతకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేయాలి..

**ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు**



**ఉప్పల్,సెప్టెంబర్20 (సూర్యరేఖ)**తెలంగాణ సంప్రదాయాలకు,సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలను రామంతపూర్ చిన్న చెరువులో నిర్వహించేందుకు కావలసిన సదుపాయా లను కల్పించాలని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజుని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల మంగా,జిల్లా మహిళా మోర్చా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి,లు శనివారం కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 20 సంవత్సరాలుగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న బతుకమ్మ సంబరాలు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ చిన్న చెరువులో బతుకమ్మ పండుగ జరుపుకునేందుకు తగిన సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ,చిన్న చెరువులో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని డి.ఇ.నాగమణికి ఆదేశాలు జారీ చేశారు.


# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు





**బెల్లంపల్లి,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండల కేంద్రంలోని ఆకెనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన బతుకమ్మ పండుగ సంబరాలను ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ...మన తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాల పండుగలను నిర్వహించు కోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. బతుకమ్మ ఆటపాటల వేడుక అనంతరం పిల్లల చేత రంగురంగుల తీరొక్క పూలను తెప్పించి పాఠశాల ఆవరణంలో పెద్ద ముత్తయిదుల చేత బతుకమ్మలను పేర్చి కుంకుమ పసుపులతో గౌరమ్మను పెట్టి పూజ చేసిన అనంతరం బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ అంబరాన్నంటిన సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి జేరిపోతుల ఉపాధ్యాయులు జ్యోతి కుదురుపాక,విద్యార్థుల తల్లిదండ్రులు కే.వెంకటమ్మ, పి.అనూష బానమ్మ సత్యమ్మ,వైద్య సిబ్బంది తిరుమల పుష్పలతా అంగన్వాడీ టీచర్స్, డి. సత్యమ్మ వరలక్ష్మి ఎస్.పద్మ ఎన్.శంకరమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోసం బుగ్గ శివాలయంలో పూజ





**బెల్లంపల్లి,సెప్టెంబర్20 (సూర్యరేఖ)** ప్రియతమ నేత,దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని,దేశం అభివృద్ధి కోసం మోడీకి శక్తి ప్రసాదించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ప్రత్యేక పూజ చేశారు. మోడీ పేరు మీద అభిషేకం చేయించారు. మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మోడీ సేవా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా బుగ్గ శివాలయంలో ప్రత్యేక పూజ చేసి, అభిషేకం చేయించారు.ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల్ శర్మ దేశ అభ్యున్నతి కోసం పని చేస్తున్న మోడీకి శక్తి ప్రసాదించాలని దేవుణ్ణి ప్రార్థించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు,లను ఆలయ సంప్రదాయం ప్రకారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల పండుగలకు ఆర్.టి.సి బస్సు చార్జీలను పెంచడం సరైనది కాదు

**జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ అసంతృప్తి..**



**నారాయణపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** హిందూ పండుగలు,జాతరల సమయంలోనే ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి,హిందూ ప్రయాణికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం సరైనదికాదని,నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్,బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పేట డిపో మేనేజర్ లావణ్యకు శనివారం వినతి పత్రం అందించారు. అంతకు ముందు డిపో ప్రధాన గేటుఎదుట నిరసన వ్యక్తం చేశారు.హిందువుల పండుగల సమయంలో చాలామంది ప్రయాణికులు స్వస్థలాలకు వస్తుంటారని అలాంటి సమయం చూసి,బస్సు చార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమ న్నారు.డీజిల్ రేటు పెరగకున్న ఉద్దే శపూర్వకంగా హిందువుల మనోభా వాలు దెబ్బతీసేలా,బస్సు చార్జీలను పెంచడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి బస్సు చార్జీలను ఉపసంహరించు కోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.గతంలో రాఖీ పండుగ సమయంలో ఉద్దేశపూర్వకంగా బస్సు చార్జీలు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్,రవి కుమార్ గౌడ్,ప్రవీణ్,వడ్ల శ్రావణ్,కృష్ణ నరసింహ చక్రి,శివకుమార్,రవి,శ్రీను,వెంకటేష్, ఆకాష్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,సెప్టెంబర్20 (సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ లో ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ క్యాంప్ 3.4.5 బస్తీ సమస్యలపై అకాలవర్షాల వల్ల రాకపోకలకు రోడ్లు అస్తవ్యస్తంగా ఏర్పడడంతో ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి కేటాయించే నిధులతో బస్తీ రోడ్లకు మర్మతులు చేయాలని వెం నరేందరరెడ్డికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించడం జరిగింది.వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయకుమార్,డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్రనాయక్(ధర్మా)డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న,తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశ్లోకద స్కూల్ ల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్20(సూర్యరేఖ)**జియాగూడ డివిజన్ ప్రాంతంలోని శ్రీశ్లోకద స్కూల్ ఉన్నత పాఠశాలలో యందు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఆమీత్ చరన్ పర్యవేక్షణలో దసరా పర్వదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆటపాటల సంబరాలల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయినులు సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా బతుకమ్మ పాటలతో ఆడిపాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల డైరేక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు పాల్గొని వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరేక్టర్లు రత్నేష్ జైస్వాల్,యం.తిరుమల్ రావు,బి.అన్వేష్ జి.జయ కోఆర్డినేటర్ మాలతి,తదితరులు పాల్గోన్నారు.

### ఉప్పల్ కుమ్మరి సంఘం భవనం నిర్మిస్తా..

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ కుమ్మరి సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.కుమ్మరి సంఘం భవనం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఉప్పల్ కుమ్మరి సంఘం భవనం నిర్మించి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కురుమ సంఘం నాయకులు జి.బోగుట యాదయ్య,జి. మల్లేష్ ,భాస్కర్,అశోక్ ఫోటో,బుల్లెట్ కృష్ణ,ఎన్. జంగయ్య,బి.ప్రకాష్, జి.రాధాకిశోర్,కీసర భిక్షపతి,జి మహేశ్ భిక్షపతి జి.కృష్ణ (సత్తయ్య) తదితరులు పాల్గొన్నారు.

### లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**తెలుగు విభాగం అధ్యాపకురాలు పున్న ధనలక్ష్మి**




**హైదరాబాద్,సెప్టెంబర్20(సూర్యరేఖ)**సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం అధ్యాపకురాలు పున్న ధనలక్ష్మి ఆధ్వర్యంలో కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సుశీల్ తుకారం అంబాద్కర్, డా.సోఫాన్ కాశీనాథ్ (కామర్స్, మేనేజ్మెంట్)డా.గణేష్ బంగాలె (కెమిస్ట్రీ విభాగాధిపతి)గోవింద్ సర్,ఈ కార్యక్రమంలో జంషీద్ రేష్మ,రమాదేవి చంద్రకళ,సునీత,శ్వేతా శ్రీదేవి,డా.సంధ్యా దాస్,దేవర్షి,విశాల్,సాయినాథ్, కళాశాలలోని ఆఫీస్ వారందరు తదితరులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

### అంబులెన్స్ లో తనిఖీ చేసిన జిల్లా అధికారి రవికుమార్..



**నిజాంపేట,సెప్టెంబర్20 (సూర్యరేఖ)**మండలానికి సంబంధించిన అంబులెన్స్ ను శనివారం జిల్లా అధికారి రవికుమార్,ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.అంబులెన్స్ కు సంబంధించి రికార్డులను మందులను పరిశీలించారు. జిల్లాలో వైరల్ ఫీవర్ కేసులు ఎక్కువ అవుతున్నాయని అంబులెన్స్ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదంలో యాక్సిడెంట్ కేసులు పట్ల అంబులెన్స్ సిబ్బంధి పనితీరును అభినందించారు.ఈ కార్యక్రమంలో స్వామి,సురేష్,ఉన్నారు.

## బతుకమ్మ ఆటపాటలల్లో సరస్వతీ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు..





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** దసరా బతుకమ్మ పండుగ పర్వదినాని పురస్కరించుకొని జియాగూడ డివిజన్ యందలి సరస్వతీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్చార్జ్ కే.మహేశ్వరీ పర్యవేక్షణలో ప్రిన్సిపల్ సేనేత్ర కావేలే అడుగు జాడల్లో అడుగేస్తూ విద్యార్థినులు బతుకమ్మ ఆట పాటలతో సాంప్రదాయ బద్ధంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్, కరస్పాండెంట్ బాల్ రాజ్ కావులే హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీల్,శ్వేతా తోరేన్,సుశాంత్ తోరేన్ తదితర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు..



**నిజాంపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య దైవమైనటువంటి బతుకమ్మ పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో శనివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళలు గాంధీ కచేరి వద్దకు చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ పండుగ సంబరాలను జరుపుకున్నారు. మహిళలు సాంప్రదాయ పద్ధతులతో బతుకమ్మ పండుగ వేడుకలను జరుపుకుంటామని మహిళా సోదరీమణులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలుతాజా మాజీ ఎంపిటిసి లహరి వినోద జ్యోతి వర్ష ప్రియాంక సుజాత,స్వప్న, లావణ్య కవిత, లక్ష్మి,శోభ,తదితరులు ఉన్నారు.

## ఆర్టీజన్ల ముందస్తు అరెస్టులు..



**నిజాంపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శనివారం విద్యుత్ ఆర్టీజనులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాదులో ఆర్టిజన్ల జేఏసీ ఏర్పాటుకు బయలుదేరుతున్న తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ఆర్టిజన్ల సమిష్టి కృషితో జేఏసీ ఏర్పాటు చేసుకుంటామని వారి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టిజన్లు తిరుపతి,దేవరాజ్,బాలయ్య,ఉన్నారు.

## ఉప్పల్ లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ శ్రీగాయత్రి స్కూల్,సర్ మౌంట్ స్కూల్ లో వైభవంగా బతుకమ్మ సంబరాలు. పూలను పూజిస్తూ,ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ మన బతుకమ్మ,తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం మరియు కాలనీ మహిళలు,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు





**నిజాంపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన విలేకరి కట్టప్రభాకర్ తమ్ముడు కట్ట శ్రీనివాస్(55) గుండెపోటుతో మరణించడం జరిగింది.అలాగే నిజాంపేటకు చెందిన బీఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్ అజీజ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్,ల తండ్రి మహమ్మద్ షాబుద్దీన్ (90)గుండెపోటుతో మరణించగా ఇరువురి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి,హాజరై పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఇరువురి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే లీలా గ్రూప్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మోహన్ నాయక్,మాజీ జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ హాజరై వారి కుటుంబ సభ్యులను పరమర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్,మాజీ సొసైటీ చైర్మన్ భాజచంద్రం పుట్టి యాదగిరి సుప్రభాత రావు,తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ ముత్యంరెడ్డి లింగంగౌడ్ మసుద్ అలీ, మోహన్ రెడ్డి సత్యనారాయణరెడ్డి దయాకర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, రంజిత్ గౌడ్ బాల్ రెడ్డి,వెంకట స్వామిగౌడ్ నాయిని మహేష్ వెంకట్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతుల పాలిట ఆరాధ్యదైవం బలరాముడు...





**నారాయణపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,పళ్ళ బురుజు బాహర్ పేట వెంకటేశ్వర దేవాలయంలో నగర అధ్యక్షుడు ఆకులవెంకటప్ప ఆధ్వర్యంలో ఘనంగా బలరాముని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం జరిగినది. స్వామి వారి జన్మదినం పురస్కరించుకొని వ్యవసాయ రైతులకు బలరామ జయంతి సందర్భంగా రైతులందరూ భారతీయ కిసాన్ సంఘ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార మార్గానికి ఐక్య మత్యంగా పరిష్కరించుకోవాలని కోరారు.వ్యవసాయ అభివృద్ధికి వివిధ అంశాల ద్వార మంచి దిగుబడులు ఇచ్చే విత్తనాలు వేసుకొని,ఆర్థికంగ లాభ దాయక పంట పండించాలని,పంటలు ఆరోగ్యంగా ఉండాలంటే పంటలకు ఎలాంటి విషపూరితమైన ఎరువులు వెయ్యరాదని,భూమి కలుషితమై పంటలు పాడై ఆర్థికంగా నష్టపోయే అవకాశముందని తెలిపారు.కాబట్టి సేంద్రియ ఎరువులు,పశువుల ఎరువులు,వర్మి కంపోస్టు పచ్చిరొట్టె ఎరువు,ఎక్కువ ప్రాధాన్యత నిస్తూ భూసారాన్ని పెంచి భూములను కాపాడి పంటలను లాభ దాయకంగ పండించాలని సూచించారు.ఈ ప్రాంతంలో సాగునీరు త్రాగునీరు కొరకుత్వరలో ఎత్తిపోతల పథకంపై నీళ్లు వస్తున్న సందర్భంగా పొలాలపై ఎక్కువ దృష్టిసాధించి సాగునీరు లబ్ధిపొందడానికి కాలువల ద్వారా ఆయకట్టు పెంచుకోవాలని అందరు రైతులు ప్రణాళిక ప్రకారం రెవెన్యూ సమస్యలపై ఎప్పటి కప్పుడు ప్రభుత్వంతో భూ,భారతి ద్వారా మన దరఖాస్తులు పరిష్కారమార్గానికి రెవెన్యూ అధికారులతో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శాసమూల బాలప్పయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కిన్,నగర ఉపాధ్యక్షుడు తంగ విశ్వనాథ్ రెడ్డి,నగర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ గొడుగు,పట్టణ కార్యదర్శి అంజయ్యయాదవ్, సహాయ కార్యదర్శి బాపనపల్లి రాము,బాపనపల్లి శివప్ప,పూలమూల రాజు,గొల్ల ఈరప,తమ్మలి ఆంజనేయులు బాపనపల్లి మహారాజు,తమరి ఆంజనేయులు బండ గొండ ఆంజనేయులు,మన్నె సతీష్ కుమార్,అప్పిరెడ్డిపల్లి కళ్యాణ్,గాళ్ళ రాజు,ఆకుల శ్రీనివాస్,పుట్పాక్ ఆనంద్,గడ్డం రానా, పొలముల అంహజప్ప బాలకృష్ణ పొలముల హనుమంతు,ఆ కుల చంద్రప్ప,బుర్ర బసప్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంజీర విద్యాలయంలో బతుకమ్మ సంబరాలు





**రామాయంపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** స్థానిక మంజీరా విద్యాలయంలో శనివారం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ప్రకృతిని ఆరాధించే పండగ బతుకమ్మ పండగ పూలు బాగా వికసించే కాలంలో జలవనరులు, సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీ,స్త్రీలు బొడ్డెమ్మను దశమి రోజు నుంచి ఆరంభిస్తారు. మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మలను బతుకమ్మతోపాటు నిమజ్జనం చేస్తారు.బృహతమ్మ నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని చోళులకు తెలియజేస్తూ మేరు పర్వతంలో పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు. తెలంగాణ వాసులు అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా దాదాపు వేయి సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. ఆడపిల్లలు అందరూ ఒకచోట చేరి తీరొక పూలతో అందంగా పేర్చేది బతుకమ్మ.మొదటి రోజు అమావాస్య రోజు జరుపుకునే బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మని రెండవ రోజు అటుకుల బతుకమ్మని,మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మని నాలుగవ రోజు నాన్న బియ్యం బతుకమ్మని, ఐదవరోజు అట్ల బతుకమ్మ అని,ఆరవ రోజు అలిగిన బతుకమ్మ అని,ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ అని,ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతుకమ్మ అని,చివరి తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మ అని సద్దులు కలిపి నైవేద్యంగా పెట్టడం జరుగుతుంది. ఊరువాడ అంతా కలిసి ఉత్సాహంగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు సంప్రదాయ దుస్తులలో వచ్చి బతుకమ్మలను తీరొక ఆకృతిలో పేర్చడం జరిగింది . తులసి కోట ఆకారంలో శివలింగం ఆకారంలో దుర్గా స్వరూపిణి, నవ అలంకారాలలో విద్యార్థులందరూ బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పేర్చడం జరిగింది. పిల్లలందరూ బతుకమ్మలు,కోలాటాలు ఆడి చివరికి బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు దుర్గామాత ఆకృతిని చక్కగా గీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి మౌనిక, సౌమ్య సుస్మిత అనిల్ శ్రీశైలం ,శ్రీనిత పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# దామరగిద్ద మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన విజ్ఞాన సదస్సు






**నారాయణపేట,సెప్టెంబర్20 (సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధానన్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా,దామరగిద్ద మండలంలోని కానుకుర్తి గడిమున్కంపల్లి ఉడుమల్ గిద్ద, గ్రామాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ కె.లక్ష్మీపతిగౌడ్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ ఎన్.నాగేశ్వరి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడు తూ...న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు.వృద్ధుల సంరక్షణ సంక్షేమానికి సంబంధించిన చట్టాలు పథకాల గురించి అవగాహన కల్పించడం సమాజంలోని బలహీనవర్గాల హక్కులు,గిరిజన హక్కులు,బాల్య వివాహాలు,బాలకార్మిక చట్టాలు వయోవృద్ధుల చట్టం పిల్లలు వారసులు,తమ తల్లిదండ్రులు సీనియర్ సిటిజన్లకు ఆర్థికంగా శారీరకంగా మానసికంగా సహాయం అందించడం వారి చట్టబద్ధమైన బాధ్యత మహిళలకు రక్షణచట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ రసీదులను జాగ్రత్త పరచుకొని నష్టం వారిని ఎదుర్కోకుండ,తమను తాను కాపాడుకోవాలని తెలిపారు.న్యాయపరమైన రక్షణ చట్టపరమైన అవగాహన,ఉచిత న్యాయ సహాయం ఎలాపొందాలి,అమలు వంటి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి,న్యాయ సలహాల కోసం15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రెటరీస్ రాజేష్,అస్మా బేగం,నిరంజన్ కుమార్ ఏఎస్ఐ బి.అరుణ్ పోలీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్స్,తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మాధారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం







**హైదరాబాద్,సెప్టెంబర్ 20 (సూర్యరేఖ)** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండలం మాదారం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. మాధారం గ్రామంలో జరుగుతున్న 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం మూడవ రోజు వివిధ సేవా కార్యక్రమాలతో సార్థకమైంది.యశోదా హాస్పిటల్స్ సహకారంతో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు రక్తపోటు షుగర్ టెస్టులు,కంటి పరీక్షలు,దంత పరీక్షలు చేసి వైద్య సలహాలు మరియు అవసరమైన మందులు అందజేయడం జరుగుతుంది.గ్రామ ప్రజలకు ఇది ఎంతో మేలు చేకూర్చింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ రేవ్. బ్రదర్ అరుణ్ ప్రకాష్ ప్రిన్సిపాల్ పి.జయంతిరెడ్డి శిబిరాన్ని సందర్శించారు. వారిని ఎన్ఎస్ఎస్ బృందం ఘన స్వాగతం అనంతరం జెండా ఆవిష్కరణ చేసి,గ్రామ సర్పంచ్‌తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం వారు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.ప్రశాంత్ ఎన్ఎస్ఎస్ సభ్యుడు నవీన్ అందరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను వారి విలువైన సేవా కార్యక్రమాలకు అభినందించారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి



**మందమర్రి,సెప్టెంబర్20(సూర్యరేఖ)**ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం విహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షులు రామ్ శ్రీనివాస్,లు డిమాండ్ చేశారు.ఈ మేరకు వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ...రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడిచినప్పటికీ వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నిలబెట్టు కోలేదని వారు మండిపడ్డారు. వికలాం గులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని,పింఛన్ 6000కు పెంచి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు మొత్తం బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుముల రాజు మాదిగ,సిరికొండ రవి మాదిగ, కొంపల్లి కుమార్ మాదిగ,రవి మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# యువత సరైన ప్రణాళిక, పట్టుదలతో వ్యాపారంలో రాణించాలి

**తిరుమల డిజిటల్ ప్రారంభోత్సవం..**
**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



**షాద్ నగర్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** యువత వ్యాపారంలో సరైన ప్రణాళిక,పట్టుదలతో నిరంతర కృషితో సమాజంలోని మార్పులను గమనిస్తూ వాటికనుగుణంగా మెలకువలు పాటిస్తూ వ్యాపార రంగంలో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలన్నారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల డిజిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈ సందర్భంగా తిరుమల డిజిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్,ఈశ్వర్ రాజు,జూపల్లి కౌశల్య శంకర్,పిల్లి శారద శేఖర్,బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్,పాపిరెడ్డిగూడ మాజీ ఎంపిటిసి రాంచందర్ బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి,పల్లె రఘునాథ్ రెడ్డి,శేరి శ్రీనివాస్ రెడ్డి జయంత్ రెడ్డి,దినేష్ సాగర్,చందర్ తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ ముందు ఆరుగురు పేకాట రాయుళ్ల బండోవర్..




**నిజాంపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామ శివారులో గల గోపరి రమేష్ కు చెందిన పౌల్ట్రీ ఫామ్ లో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై రాజేష్ ఆయన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకొని వారి వద్ద 6 సెల్ ఫోన్లు,2 బైకులు,రూ.50,960 నగదును స్వాధీనం చేసుకొని అట్టివారిపై కేసు నమోదు చేశారు.శనివారం సత్ప్రవర్తన కింద ఆరుగురుని తాహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## హబ్సిగూడ డివిజన్ శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,సెప్టెంబర్20 (సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ వాసవినగర్ కు చెందిన శేఖర్ చారి వెంకట్ రెడ్డినగర్ లో వెల్డింగ్ వర్క్ జీవనం కొనసాగిస్తున్నారు.శనివారం శేఖర్ ఆకస్మికంగా మృతి చెందారు.శేఖర్ చారి కుటుంబ సభ్యులను ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబనికి ఎప్పుడు అండగా ఉంటానని, కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. శేఖర్ చారి అంతక్రియలు అయ్యేవరకు దగ్గరుండి తగిన సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ శ్రీనివాస్ చారి ప్రకాష్ కార్తీక్ రఘు పటేల్ బాబీకాలనీ వాసులు పాల్గొన్నారు.

## గొర్ల పెంపకందారులపై అటవీ అధికారుల వేధింపులు ఆపండి..



**మందమర్రి,సెప్టెంబర్20(సూర్యరేఖ)**చెన్నూరు నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాల్లో గొర్రెలు,మేకల పెంపకం దారులపై అటవీశాఖ అధికారుల వేధింపులను అరికట్టాలని మంత్రి వివేక్ వెంకటస్వామిని కురుమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుంట శ్రీశైలం కోరారు.ఈ మేరకు శనివారం హైదరాబాదులో రాష్ట్ర కార్మిక గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గొర్లు,మేకలను మేపేందుకు అడవిలోకి అనుమతులు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లమని తెలిపారు. అడవిలోకి అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో గొర్లు మేకల వృత్తిదారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని,వారిని దృష్టిలో పెట్టుకొని అటవీ అధికారుల వేధింపులు నిలిపివేసేలా చర్యలు చేపట్టి వారికి జీవనోపాధికి ఆటంకం కలగకుండా చూడాలని మంత్రిని కోరామని తెలిపారు.దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వివేక్ గొర్లు మేకల కాపరులపై అటవీ అధికారులు దాడులు నిలిపివేసి గొర్లు అడవిలో మేతకు అనుమతించేలా చర్యల చేపట్టాలని జిల్లా అటవీ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.అలాగే మంచిర్యాల జిల్లాలో గొల్ల కురుమల భవన నిర్మాణానికి స్థలానికి కేటాయించాలని కోరగ దానికి సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి జిల్లాలో స్థలాన్ని కూడా కేటాయించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి,వెల్ది సాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపుకు దరఖాస్తు





**ఆర్మూర్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** ప్రఖ్యాత ఆర్మూర్ పసుపు కోసం ఒక ముఖ్యమైన మైలురాయి చేరుకుంది.ఆర్మూర్ పసుపు దరఖాస్తు విజయవంతంగా జిఐ రిజిస్ట్రీ చెన్నైకి దరఖాస్తు నంబర్ 1624తో సమర్పించబడింది. సాంకేతికంగా సెప్టెంబర్ 19,2025న చెన్నైలోని జిఐ రిజిస్ట్రీ ఆమోదించింది.ఆర్మూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ మంథని,ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, ఆర్మూరు పేరిట దాఖలు చేశారు. తెలంగాణ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పిడిగాం సైదయ్య నాబార్డ్ మద్దతుతో ఈ భౌగోళిక గుర్తింపు ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడిగా ఉన్నారు.ఆర్మూర్ పసుపు ఆవిర్భావ మూలం,రకాల లక్షణాలు జీవరసాయన ప్రొఫైలింగ్,రైతుల పద్ధతులు డిఎన్ఎ ట్యాగింగ్, నిజామాబాద్ జిల్లాలో పండించిన ఆర్మూర్ పసుపు రకం ప్రత్యేక పాత్ర,భౌగోళిక లింకుల గురించి కీలక సమాచారాన్ని సేకరించారు.జిఐ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న హ్యూమన్ వెల్ఫేర్ అసోసియేషన్,జనరల్ సెక్రటరీ,పద్మశ్రీ డాక్టర్ రజనీకాంత్,రైతుల తరఫున జిఐ టెక్నికల్ ఫెసిలిటేటర్గా వ్యవహరించి జిఐ దరఖాస్తును దాఖలు చేశారు.శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి మాట్లాడుతూ... 'భౌగోళిక సూచిక (జిఐ) రిజిస్ట్రేషన్ రైతులకు, ముఖ్యంగా ఆర్మూర్ పసుపును పండించే వారికి గేమ్-ఛేంజర్ కానుందని,ప్రీమియం ధర,మార్కెట్, ఎగుమతి సామర్థ్యం వంటి ఆర్థిక మార్కెట్ ప్రయోజనాలు జిఐ ట్యాగ్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు.జిఐ-ట్యాగ్ చేయబడిన ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాల వల్ల ఇత్తులు అధిక ధరలు పొందుతారని తెలిపారు. హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం తెలంగాణ ఉద్యానవన వారసత్వాన్ని రక్షించడానికి కృషి చేస్తోంది.మరో 15 పంటలు క్షేత్ర పరిశోధనలు, రైతులతో చర్చించిన తర్వాత దరఖాస్తు చేస్తామని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.జిఐ ట్యాగ్లు అంతర్జాతీయ గుర్తింపును పెంచుతాయని ఎగుమతి అవకాశాలు పెరుగుతాయని,నిజమైన ఉత్పత్తిదారులకు మాత్రమే ప్రయోజనం.. అందుకే ఈ ప్రాజెక్టుకు ఆర్థికంగా మద్దతు ఇచ్చామని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ కే. ఉదయ భాస్కర్ అన్నారు. నాబార్డ్-జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎస్.ప్రవీణ్ కుమార్ బృందంతో ఉన్నారు. జిఐ రక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న 7వ పసుపు రకం ఆర్మూర్ పసుపు.ఈరోడ్ మంజల్ (ఈరోడ్ పసుపు) వైగావ్ పసుపు,సాంగ్లి పసుపు,లకాడాంగ్ పసుపు,వాస్మత్ హల్ది (పసుపు)జిఐ ట్యాగ్ మంజూరు చేయబడ్డాయి. అయితే ఈ 2025



జనవరిలో జారా?ఇట్లోని సెరైకేలా-ఖర్సావన్ జిల్లా నుండి దరఖాస్తు చేసుకున్న ఖర్సావన్ పసుపు ముందస్తు పరీక్షలో ఉంది.ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన డాక్టర్ సైదయ్య మాట్లాడుతూ...ఇది జిఐ రక్షణ స్వదేశీ పంటల సాగును ప్రోత్సహిస్తుందని, జీవవైవిధ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుందని అన్నారు.

# కార్మెల్ పాఠశాలలో స్కిల్స్ స్పార్కింగ్ డే






**మందమర్రి,సెప్టెంబర్20(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాలలో స్కిల్స్ స్పార్కింగ్ డే(ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం) ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జేవియర్ రెక్స్ అధ్యక్షతన నిర్వహించిన స్కిల్స్ స్పార్కింగ్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో నిక్షిప్తమై ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేలా నూతన ఆవిష్కరణలు రూపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు సెల్ ఫోన్ల వాడకాన్ని తగ్గిస్తూ నూతన ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జేవియర్ రెక్స్ మాట్లాడుతూ... పిల్లలలోని సృజనాత్మకతను వెలికితీస్తూ పాఠ్యపుస్తకాల సారాన్ని నిజజీవితంలో ఎలా అన్వయించుకోవాలో తెలియచేయడం కోసమే స్పార్కింగ్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం విద్యార్థినిలు ఉపాధ్యాయునిలు నూతన ఉత్సాహంతో బతకమ్మ ఆట పాటలతో సంబరాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లులు పాల్గొన్నారు.

# నూతన రెండు పథకాలను సద్వినియోగం చేసుకోండి

నారాయణపేటజిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి ఎంఏ.రషీద్..

**నారాయణ పేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల అభ్యున్నతి కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించిందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి ఎంఏ.రషీద్ కోరారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు విడాకులు పొందినవారు,అనాథలు అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి రూ.50వేలు సహాయం చేశారు.రేవంతన్నా కాసహారా మిస్కీన్ల కోసం ఫకీర్,దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కోసం ఒక్కొక్కరికి రూ.1లక్ష గ్రాంట్ను కేటాయించడం జరిగిందన్నారు.కావున అర్హత కలిగిన మైనారిటీ మహిళలు,ఫకీర్,దుదేకుల వారు తమ ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ల వివరాలు,ఈనెల 19వ తేదీ నుంచి అక్టోబర్ తేదీ 6వ తేదీ వరకు గ్రూప్ ఆఫ్‌లైన్ దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది.దరఖాస్తులను ఆన్లైన్‌లో వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించా రు.ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించడానికి వచ్చేనెల 6న,చివరి తేదీ అని వివరించారు.ఈ సదవకాశాన్ని మైనారిటీ మహిళలు, ఫకీర్ దుదేకులవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి,(కలెక్టరేట్ కాంప్లెక్స్)ని సంప్రదించండని .నారాయణపేట(ఎంఏ.రషీద్) జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి ప్రకటనలో తెలిపారు.

## చల్మెడ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ పండుగ సంబరాలు..



**నిజాంపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో సాంప్రదాయ పద్ధతిలో జరుపుకునే బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు మోహన్,మమత,నవీన్ రత్నాకర్,జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం పోటీలు..

హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి
విద్యార్థినిలను అభినందించి నోట్ పుస్తకాలు అందజేసిన






**షాద్ నగర్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** షాద్ నగర్ పట్టణంలోని బాలికల పాఠశాలలో శనివారం షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ ఆత్మనిర్భర్ భారత్ వికసిద్భారత్ స్వచ్ఛ భారత్ పై అవగాహన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.విద్యార్థులను అభినందిస్తూ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నోటు పుస్తకాలు హెడ్ మాస్టర్ ద్వారా పంపిణీ చేయించి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేపల్లి అశోక్ గౌడ్, ఇస్నాతి శ్రీనివాస్ చేగు సుధాకర్ అప్ప,మోహన్ సింగ్,రంగస్వగౌడ్,అనిల్ కుమార్ గౌడ్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలు..

చేవెళ్ల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**రంగారెడ్డి,సెప్టెంబర్20(సూర్యరేఖ)**సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలని చేవెళ్ల సాంఘిక సంక్షేమ బాలికల ప్రిన్సిపాల్ మాలతి అన్నారు.శనివారం ప్రిన్సిపాల్ మాలతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రంగురంగుల దుస్తులు ధరించిన విద్యార్థులు పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా తీర్చిదిద్దారు. విద్యార్థినులు సాంప్రదాయ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ చుట్టూ తిరిగారు.పూల పరిమళాలతో నిండిన ఆవరణలో ఆనందోత్సాహాలతో బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు.అనంతరం ప్రిన్సిపాల్ మాలతి మాట్లాడుతూ...పాఠశాల అనేది కేవలం పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా,మన సంప్రదాయాలు,ఆచారాలు,సాంస్కృతిక విలువలను పిల్లల్లో నాటే ప్రేరణ స్థలంగా ఉంటుందన్నారు.ఇక్కడ విద్యతో పాటు సంస్కృతిని కూడా పిల్లలకు పరిచయం చేయడం ద్వారా వారిలో సమాజంపై అవగాహన పెంపొందుతుందన్నారు.బతుకమ్మ వేడుకలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ ఆటలు,పాటలు ప్రదర్శించారు.విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యం కలిగిస్తూ,సంప్రదాయాల పరిరక్షణలో పాఠశాలల పోషించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.పల్లెల గుండెల్లో పుట్టిన బతుకమ్మ పండుగను పట్టణంలోనూ,పాఠశాలలోనూ ఘనంగా జరపడం ద్వారా విద్యార్థులు సంస్కృతికి అద్దం పట్టారని తల్లిదండ్రులు ప్రశంసించారు.ఈ వేడుకలలో ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ ప్రణీత,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కొలహాలంగా చిన్నారుల కోలాటం ఆటలు

## మురిపించిన విద్యార్థినీల,ఉపాధ్యాయునీల ప్రత్యేక బతుకమ్మ పాటలు...

## ఇండియన్ హైట్స్ స్కూల్లో అంబరాన్నంటిన బతుకమ్మ,విజయదశమి సంబరాలు..

## విద్యార్థినీలతో కలసి ఆడిపాడిన స్కూల్ చైర్మన్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు..





**షాద్ నగర్,సెప్టెంబర్20(సూర్యరేఖ)**తెలంగాణ ఆడపడుచులు,చిన్నారులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూసే అతి పెద్ద వేడుక బతుకమ్మ పండుగ స్కూల్ చైర్మన్ విశ్వేశ్వర్ దాక్షాయని అన్నారు.శనివారం పట్టణంలోని ఇండియన్ హైట్స్ స్కూల్లో చైర్మన్ విశ్వేశ్వర్ దాక్షాయని ఆధ్వర్యంలో ముందస్తూ బతుకమ్మ విజయదశమి సంబరాలు వైభవంగా జరిగాయి. విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణతో,పూలతో అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ నృత్యాలు నిర్వహించారు.8వ తరగతికి చెందిన రిత్విక విద్యార్థిని మొదటి బహుమతి పొందగా,7వ తరగతికి చెందిన సహస్ర అమ్మాయి ద్వితీయ బహుమతి సాధించగా,5వ తరగతికి చెందిన లితిక మూడవ స్థానం పొందారు. విద్యార్థినీలకు ప్రిన్సిపాల్, పేరెంట్స్ తో కలసి బహుమతులు అందజేశారు.అనంతరం స్కూల్ చైర్మన్ దాక్షాయని మాట్లాడుతూ...బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్కూల్లల్లో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో విజ్ఞానానికి ప్రాధాన్యత చాటే కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థులకు మన గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలు నేటి విద్యార్థులకు యువతకు అర్థమయ్యే చేయవచ్చని అన్నారు.ఈ బతుకమ్మ సంబరాలలో డైరెక్టర్స్ మహేష్ విశ్వేశ్వర జగదీశ్వర్,పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం విద్యార్థి నిలువిద్యార్థులు పాల్గొన్నారు.



## కేఎల్ రెడ్డి నగర్ లో రోడ్డు పనులను పర్యవేక్షించిన అధికారులు,కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్ రెడ్డినగర్ లో నూతన రోడ్డు పనులను మున్సిపల్ డిఈ.రూప, ఏఈ. స్రవంతి,లతో కలిసి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ శనివారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ...రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మల్లాపూర్ డివిజన్లో అత్యధిక అభివృద్ధి పనులు కొనసాగుతుందని తెలిపారు.కేఎల్ రెడ్డి నగర్ లో రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మైయితీల్ యాకుబ్ రెడ్డి, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## ఆదర్శపాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు..



**మందమర్రి,సెప్టెంబర్20(సూర్యరేఖ)**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ సంబరాలు పట్టణంలోని తెలంగాణ ఆదర్శ (మోడల్)పాఠశాలలో సంప్రదాయ రీతిలో వేడుకలను వైభవంగా నిర్వహించారు.శనివారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని వివిధ రంగు రంగుల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి అందంగా అలకంరించి బతుకమ్మలను ఒక చోట పేర్చి సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేస్తూ వేడుకలను కోలాహాలంగా జరుపుకున్నారు.బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొలనులో ఆట పాటలు ముగిసిన అనంతరం బతుకమ్మలను వేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ. తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకగా జరుపుకునే బతుకమ్మ సంబరాలు ప్రజలు విద్యార్థులు నూతన ఉత్తేజాన్ని నింపాలని ఆకాంక్షించారు.పూల పండుగ బతుకమ్మ పండుగ అని ప్రపంచం లోనే పూవులనే దేవతగా భావించి జరుపుకునే గొప్ప పండగ బతుకమ్మ పండగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళ ఉపాధ్యాయులు,విద్యార్థినిలు వారి తల్లులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

షబ్బీర్ అలీ



**కామారెడ్డి,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహానిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ శనివారం పంపిణీ చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కామారెడ్డి పట్టణ కేంద్రంలో లబ్దిదారులకు చెక్కులను అందచేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ...ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందించడం జరుగుతుందని తెలిపారు.రైతులకు రుణమాఫీ చేసి రైతులకు భరోసా కల్పించామని,మహిళలకు ఉచిత బస్సు రూ.500కు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

## సేవా పక్వాడ్ తో పరిసరాల పరిశుభ్రం

**రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం..**

**రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని 15 రోజుల సేవా కార్యక్రమాలలో భాగంగా శనివారం రాజేంద్రనగర్ డివిజన్ రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం, సేవా పక్వాడ్ డివిజన్ కన్వీనర్ బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ క్లబ్ పరిసరాల్లో ఉన్న పిచ్చి మొకలను తొలగించారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని,రోగాల భారీన పడకుండా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు.నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు కార్యకర్తలందరూ సేవా కార్యక్రమాలలో నిమగ్నం కావాలని విజ్ఞప్తి చేశారు.స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలన్నారు.ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మేకల వనితారెడ్డి, డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్,డివిజన్ మాజీ అధ్యక్షులు జి.బాబురావుఎస్.వాసు హరికిషన్ జీ,రవీందర్, ఎస్.రాజశేఖర్ రెడ్డి యూ.పవన్,మల్లేష్ చారి,సరిత రెడ్డి,పద్మావతి స్వామి,రవి,పుస్తకాల వంశీ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికంలో సదరన్ క్యాంపు ఏర్పాటు నిర్ణయం అభినందనీయం

**పెన్షన్ పెంపు,ఉచిత బస్సు పాసులు,ఆర్థిక రుణాలు,ఉప పరికరాలు కల్పించాలి..**

**ఎన్పిఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి**




**షాద్ నగర్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** స్థానిక ప్రజల సౌకర్యార్థం దివ్యాంగుల కోసం సదరన్ క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎన్పిఆర్డీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి అన్నారు.ఇప్పటివరకు సుదూర ప్రాంతాలకు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాల్సిన పరిస్థితి ఉండేదని,ఇకపై ఆ ఇబ్బందులు తొలగనున్నాయని ఆయన పేర్కొన్నారు.అక్టోబర్ నెలలోనే ఈ క్యాంపు అందుబాటులోకి రానున్నదని శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయమని,ప్రజల తరపున తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని భుజంగరెడ్డి తెలిపారు.ప్రాంత ప్రజలు,ముఖ్యంగా దివ్యాంగులు ఇకపై దూరప్రాంతాలకు వెళ్లకుండానే సులభంగా సదరన్ క్యాంపులో సేవలు పొందగలరని ఆయన అన్నారు.అలాగే పెన్షన్ పెంపు అంశాన్ని కూడా త్వరలో అమలు అయ్యేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని భుజంగారెడ్డి కోరారు.అలాగే ఆర్థిక రుణాలు,ఉప పరికరాలు విద్య వైద్యం,ఉచిత బస్సు సౌకర్యం,అంతోదయ కార్డులు తదితర అంశాలను తీర్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందరూ క్యాంపుకు హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

## స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి





**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**తిరుమల డిజిటల్స్ ప్రారంభించిన**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**షాద్ నగర్,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** యువత స్వయం ఉపాధితో రాణించి ఆర్థికంగా ఎదగాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు.శనివారం షాద్ నగర్ పట్టణంలోని జడ్చర్ల రోడ్డులో అరుణ్ తదితరులు నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల డిజిటల్స్ ప్రారంభించి అనంతరం మాట్లాడారు.యువత సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూడకుండా తమ సొంత కాళ్లపై నిలబడే విధంగా రాణించాలని అన్నారు.యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు యుగంధర్ కానుగు ఆనంతయ్య, నంద కిషోర్,పిల్లి శేఖర్ జూపల్లి శంకర్,నాయకులు నక్కల వెంకటేష్ వీరేశం గుప్తా,ఒగ్గు కిషోర్,చందు నాయక్,అంచ రాజు,భీమ్ రెడ్డి,నవీన్ పులిజాల, గుడ్డు,నవీన్ దుమ్మని,రఘుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత





మైలార్ దేవ్ పల్లి డివిజన్లో అభివృద్ధి పనులను పరిశీలించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,సెప్టెంబర్20(సూర్యరేఖ)**అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోఎస్ కాలనీలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. రూ.48 లక్షలతో ఈ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.అదే విధంగా డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ, మధురానగర్ లో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను సైతం జలమండలి,జీహెచ్ఎంసీ అధికారులతో పార్టీ నాయకులతో కలిసి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చాలా కాలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.తాను ముందుండి సమస్య పరిష్కారానికి చొరవచూపానని తెలుపడంతో హర్షంవ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా సకాలంలో నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బస్తీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి నరసింహారెడ్డి,చందు నాయక్,రమేష్ రెడ్డి మన్మోహన్ రెడ్డి,తలారి చిన్న,శ్రీకాంత్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి,రాజేష్,అనిల్ రెడ్డి,భవాని జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ చాలన్ తో దొరికిపోయిన ఇద్దరు దొంగలు..



**కామారెడ్డి,సెప్టెంబర్20(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మహిళా మెడలో నుంచి గొలుసును ఈజీగా చోరీ చేసిన దొంగలు ఈ చాలనుతో దొరికిపోయారు.ఈ ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్యరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. గురువారం సాయంత్రం గాంధీనగర్ కాలనీలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి అనసూయ అనే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు.అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ సమయంలో సీసీ కెమెరాలు రికార్డు అయిన దృశ్యాలను పరిశీలించగా పాక్షికంగా బైకు నంబర్ లభించింది.బైక్ నెంబర్ ఆధారంగా తనిఖీ చేయక ఆబైకుపై ట్రాఫిక్ ఉల్లంఘన జరిమానా లభ్యమైన సీసీ కెమెరాలు రికార్డు అయిన ఫోటో ఆధారంగా రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డిగా పోలీసులు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా బాబాగౌడ్ అనే వ్యక్తితో కలిసి చోరీ చేసినట్టుగా ఒప్పుకున్నారు.శనివారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టుగా ఏఎస్పీ చైతన్యరెడ్డి తెలిపారు.అయితే నిందితులు ఫేక్ నెంబర్ ప్లేట్ తో బైకు వాడినట్లు గుర్తించామన్నారు.నిందితుల నుంచి మూడు తులాల బంగారు గొలుసు బైకు ఫోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పట్టణ సిఐ నరహరి ఎస్సై నరేష్ ,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి**

**జగిత్యాల :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతి రోజు భోజనంలోఒక పూటచిరు ధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అభా కార్డు, అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి కవిత రాణి వివరించారు.ఏఎన్ఎం మాదేశి శిరీషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చాన్నారు.


# కామారెడ్డి జిల్లాకు ఆర్కే కాలేజీ విద్యార్థులు మంచి పేరు తేవాలి



**షబ్బీర్ అలీ**

**కామారెడ్డి,సెప్టెంబర్20 (సూర్యరేఖ)**ఆర్కే కాలేజీ విద్యార్థులు కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తేవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్కే గ్రూప్ ఆఫ్ కాలేజెస్ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా కాలేజీ యజమాన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గ్రాడ్యుయేషన్ పూర్తయిన విద్యార్థులకు పట్టాలు అందించారు. వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. అనంతరం వివిధ గ్రూపుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు పారితోషికం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ముఖ్యమంత్రి లేవంత్‌రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని పర్యవేక్షిస్తున్నారని,గత పది సంవత్సరాల్లో విద్యా వ్యవస్థను భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 60వేలు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ కేటాయించడం జరిగిందని కామారెడ్డిని స్టడీ హబ్‌గా ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్కే గ్రూప్ విద్యాలయ సంస్థ అధినేత డాక్టర్ జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్లరాజు తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి చక్ర జాతీయస్థాయి,2025 పురస్కారంను అందుకున్న వేము వందనం



**రాజేంద్రనగర్,సెప్టెంబర్20 (సూర్యరేఖ)**రవీంద్రభారతిలో శ్రీఆర్యాణి సకల కళా వేదిక కరీంనగర్ వారు కనులపండుగగా నిర్వహించిన వేడుకల్లో భవానీకాలనీకి చెందిన కవి, రచయిత నటుడు దర్శకులు ప్రయోక్త వేము సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్రాంతి పరిపాలనాధికారి వ్యవసాయ విశ్వవిద్యాలయం సాహితీ రత్న సాహిత్య కళా భూషణ్ డాక్టర్ వేము వందనం,ను అతి ప్రతిష్టాత్మక కీర్తి చక్ర జాతీయస్థాయి,2025 పురస్కారం వరించింది. దీంతో పాటు స్వర్ణ కంకణం,బంగారు పతకం అందజేశారు.ఈ పురస్కారంను దివంగత గద్దర్ కుమార్తె,తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ జి.వెన్నెల గద్దార్,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దూడపాక శ్రీధర్,డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ చేతుల మీదుగా అందుకున్నారు.45 సంవత్సరాల సాహిత్య,కళా సేవా రంగాల్లో నిరంతరం చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేసి అవార్డును అందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ మేరకు అవార్డు అందించిన శ్రీగౌతమేశ్వర కళా సేవ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డుతో తనకు 101వ పురస్కారం లభించిందన్నారు.

## సింగరేణి జిఎంను సత్కరించిన మున్సిపల్ కమిషనర్



**మందమర్రి,సెప్టెంబర్ 20(సూర్యరేఖ)** సింగరేణి మందమర్రి ఏరియాకు నూతనంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిఎం ఎన్.రాధాకృష్ణను పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు శనివారం జిఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పట్టణంలో సింగరేణి, మున్సిపల్ పరిధి సంయుక్తంగా ఉండటంతో ఏరియాలోనీ పలు వార్డులో నెలకొన్న సమస్యలు,అభివృద్ధి పనులపై ఇరువురు చర్చించారు.సింగరేణి యాజమాన్యం పట్టణ అభివృద్ధికి సహకరించాలని జిఎం,ను కమిషనర్ కోరారు.

## కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జిఎం డివి సుబ్రహ్మణ్యం సేవలు మరువలేనివి..


**ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ**



**మందమర్రి,సెప్టెంబర్20(సూర్యరేఖ)** సింగరేణి కొత్తగూడెం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జనరల్ మేనేజర్ గా డివి సుబ్రహ్మణ్యం సింగరేణికి అందించిన సేవలు మరువలేనివని ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ అన్నారు.ఈ నెల 30వ తారీఖున పదవీ విరమణ పొందబోతున్న కొత్తగూడెం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ జనరల్ మేనేజర్ డివి సుబ్రహ్మణ్యం శనివారం ఏరియాలో పర్యటించగా, ఏరియా జిఎం కార్యాలయంలో ఆయనను ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ, జిఎం కార్యాలయ హెచ్వోడీ లు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.అనంతరం ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ... ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని,పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాల తో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. సింగరేణిలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ డిజిఎం ఈ అండ్ ఎం.బాలాజీ భగవతి జా,కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య,శాంతిఖని గ్రూప్ ఏజెంట్ ఖాదీర్,ఏరియా రక్షణాధికారి భూశంకరయ్య, వర్క్ షాప్ డిజిఎం దూప్ సింగ్, ఐఈడి ఎస్ఈ కే కిరణ్ కుమార్,డిజిఎం ఎఫ్ అండ్ ఏ ఆర్విఎస్ఆర్కె ప్రసాద్,పర్చేస్ అధికారి బాబు, క్వాలిటీ అధికారి ప్రదీప్,ఐటి డివై మేనేజర్ రవి, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నీట్ లో మెరిసిన యువకిరణం..

**ఉచితంగా సీటును సంపాదించిన రాజేంద్రనగర్ విద్యార్థిని సాయి దీపిక**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్20(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ లోని మణిక్యమ్మకానికి చెందిన భాగ్యలక్ష్మి,శ్రీనివాస్ చారి దంపతులను కుమార్తె సాయి దీపిక రాజోజు వైద్య విద్యలో మెరిసింది.ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఏకంగా ఉచితంగా ఎంబీబీఎస్ సీటును సంపాదించి ఔరా అనిపించింది. దీంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి.వీరి కుమార్తె పేద కుటుంబం నుంచి ఎంతో కష్టపడి ఆదర్శవిద్యాలయ రాజేంద్రనగర్ హైస్కూల్ వరకు చదువుకొని నారాయణ జూనియర్ కాలేజ్ లో చదువుకొని ఫ్రీ సీటు ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం ఎంతో గర్వకారణంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు.ఆల్ ఇండియా లెవెల్లో ర్యాంకు సాధించి నాగర్ కర్నూల్ మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటు సంపాదించినట్లు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**పథకాల ప్రయోజనాలకు యువత ముందుండాలి..**
**ప్రధానమంత్రి క్విజ్ లో పాల్గొనండి..**
**మేర భారత్ యువభారత్ వేదికపై యువత చైతన్యం..**
**కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలకు ప్రచార కారకులు యువతలే..**
**ఆర్థిక స్వలంబన కోసం యువత ముందుండాలి..**
**యువజన సర్వీసుల కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి**

**రామాయంపేట,సెప్టెంబర్20(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అనేక పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలంటే యువతనే ముందుండి నడిపించాలని మేరా భారత్ యువ భారత్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన నైపుణ్యాలపై యువ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలు అనేకం వల్ల పేద ప్రజలు మధ్య తరగతి వారు నష్టపోతున్నారని తెలిపారు.ఈ పథకాలను ముందుకు తీసుకువెళ్లడానికి మేరా భారత్ యువ భారత్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపడుతూ యువజనులను ముందుకు తీసుకువెళ్లి వారి ద్వారానే వారి కుటుంబాలకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు.యువకులను ఉత్తేజ పరచడమే కాకుండా,ప్రభుత్వ పథకాలు ద్వారా ప్రజలను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు.భారతదేశం వెనుకబడిన దేశాల జాబితా నుండి అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో మూడో స్థానంలో ఉందన్నారు.ప్రజలు ఆర్థిక స్వలంబనతో ప్రయోజనం పొందాలని ప్రభుత్వం కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముద్ర ప్రధానమంత్రి రోజ్గార్ ఇలా ఎన్నో కార్యక్రమాలు ఉన్న ప్రజలకు పూర్తిగా అవగాహన లేకపోవడం వల్ల యువకులను చైతన్య చేసి వారి ద్వారా ప్రచారం నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం మరియు మేరా భారత్ యువ భారత్ సంస్థ ధార ఇలాంటి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. క్రీడలు మరియు యువకులను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలు ఈ సంస్థ కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల అవగాహన శాఖ ద్వారా నిర్వహించబడుతుందన్నారు. ప్రధానమంత్రితో క్విజ్ కార్యక్రమంలో యువకులు అందరూ పాల్గొనాలన్నారు. మూడు సంవత్సరాల నుండి 29 సంవత్సరాల వరకు ఉన్న యువత అందరూ అర్హులైన ఆయన తెలిపారు.క్విజ్ లో పాల్గొంటే ఆర్థిక లాభాలే కాకుండా నేరుగా ప్రధానమంత్రితో కలిసే వీలు ఉంటుందని ఈ కార్యక్రమాలు అందరు పాల్గొన్నాలని ఆయన కోరారు.రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న పోస్ట్మాస్టర్ నగేష్ మాట్లాడుతూ... ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశం కనుక యువత ముందుకెళ్లాలని కోరారు.విజన్ పెట్టుకుని ఆలోచించాలన్నారు. యువత అత్యున్నతమైన కలలు కనాలని అబ్దుల్ కలాం దారిలో నడవాలని ఆయన సూచించారు. పోస్టల్ ఆఫీసులో ఇన్సూరెన్స్తో అవసరం లేదన్నారు.రూ.20 లతో రెండు లక్షల పాలసీ ప్రమాద బీమా ఉందని,అందులో అందరూ అవగాహన కలిగించి కేంద్ర పథకాలకు ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మై భారత్ యువ భారత్ సిద్దిపేట కార్యక్రమాల అధికారి కిరణ్,రామాయంపేట ప్రోగ్రాం ఆర్గనైజర్ బొంతల సత్యనారాయణ,మై భారత్ యువ భారత్ సహాయక అధికారి రాజు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు రవీందర్.స్నేహ కళాశాల ప్రభుత్వ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్న ఘనపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు





**ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి సత్యనారాయణరావు**

**కొల్చారం,సెప్టెంబర్20(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాధికారి సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణరావు,పిటిఏం సమావేశంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ... విద్యార్థులను ప్రతిరోజు వాడికి హాజరయ్యే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ...దసరా సెలవుల్లో విద్యార్థులు చెరువుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్త వహించారని విద్యార్థుల తల్లిదండ్రుల కు సూచించారు.దసరా సెలవుల్లో ఇంటివద్ద పిల్లల్ని కచ్చితంగా రోజు ఒక గంట పాటు చదివించాలని కొల్చారం మండల విద్యాధికారి



సత్యనారాయణరావు తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లోని విద్యార్థులు యొక్క ప్రతి ప్రదర్శన తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణరావు, సరిత,ప్రియాంక జ్యోతి వీరేశం,బ్రహ్మచారి,రమేష్, పాఠశాల విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంద్రాణి మహా విద్యాలయ పాఠశాలలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్20(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ప్రాంతంలోని ఇంద్రాణి మహా విద్యాలయ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఓడి ఇంద్రాణి అశోక్ కుమార్ సూచనల మేరకు జియాగూడ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో అత్యంత వైభవంగా బతుకమ్మ సంబరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఎమ్.మిథిలేష్ కుమార్ అతిధులుగా వైస్ ప్రిన్సిపాల్ ఎం.దివ్య జ్యోతి లు పాల్గొని బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థిని వివిధ దేవతా మూర్తుల వేశధారణలతో కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సంస్కృతీ సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆటపాటలతో బతుకమ్మ సంభరాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ప్రియాంశు శ్రీవాస్తవ్ అకడమిక్ కోఆర్డినేటర్ సింధూజ ఇంచార్జు శ్వేత మీనాక్షి శిరీష ఆఫీస్ సబార్డినేట్ మిస్టర్ రిజ్వాన్ ఫ్లోర్ ఇంచార్జ్ రవి టీచర్లు రాధిక మహేశ్వరి సరిత అనసూయ భాగ్యరేఖ వనిత ప్రియ రేష్మ స్వర్ణలత ప్రగతి అశ్విని నర్సింగ్ రావు వీరేందర్ మాన్వి నితీష తదితరులు పాల్గోన్నారు.




## నగరం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించిన ఉపాధ్యాయులు..




**రామయంపేట,సెప్టెంబర్20 (సూర్యరేఖ)** నిజాంపేట మండలం ఎంపీపీఎస్ నగరం పాఠశాలలో దసరా సెలవుల సందర్భంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.విద్యార్థులకు ఈ కార్యక్రమంలో బతుకమ్మ తయారీ విధానం,బతుకమ్మ పండుగ గొప్పతనం మరియు పువ్వులను దేవతలగా పూజించే ఒక అరుదైన సాంప్రదాయాన్ని తెలంగాణ ప్రపంచానికి ఎలా చాటి చెబుతుంది.అనే విషయాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులు విపులంగా వివరించడం జరిగింది. అదే విధంగా బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు ఉపాధ్యాయురాల్లో ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటేష్ కల్పన స్రవంతి,ఏఏపిసీ చైర్మన్ భాగ్యలక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బజార్‌లో బతుకమ్మ సందడి..



**బెల్లంపల్లి,సెప్టెంబర్20(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణం బజార్ ప్రాంతం బతుకమ్మ పూలతో కళకళలాడుతోంది.ఆదివారం నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ వేడుకల సందర్భంగా ఇక్కడి మార్కెట్‌లో ప్రత్యేకమైన రద్దీ కనిపిస్తోంది. చుట్టుపక్కల గ్రామాల నుండి,దూరప్రాంతాల నుండి కూడా చిరు వ్యాపారులు వివిధ రకాల పూలను తెచ్చి విక్రయానికి ఉంచుతున్నారు.గులాబీలు, చామంతులు,బంతిపూలు,గన్నేరు,తుమ్మెదలు, మరెన్నో రకాల రంగురంగుల పూలు మార్కెట్ మొత్తం నింపేసి అందరినీ ఆకట్టుకుంటున్నాయి.ఇక మహిళలు,యువతులు గుంపులుగా బజార్‌కు వచ్చి అవసరమైన పూలను కొనుగోలు చేస్తున్నారు.ప్రతి ఒక్కరూ తమ బతుకమ్మ కోసం ప్రత్యేకంగా పూలను ఎంపిక చేసుకుంటూ మార్కెట్‌లో సందడి సృష్టిస్తున్నారు.రేపటి నుంచి ఎంగిలిపూల బతుకమ్మ కావడంతో కొనుగోలు మరింత పెరిగింది.ప్రజలు ఉదయం నుంచే మార్కెట్‌కు తరలివస్తూ పూలతో పాటు ఇతర బతుకమ్మకు సంబంధించిన సామాగ్రిని కూడా కొంటున్నారు.పూల విక్రేతలు కూడా దీన్ని ఒక మంచి అవకాశంగా భావించి ఎక్కువ మొత్తంలో పూలను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయి. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా బెల్లంపల్లి ప్రజలు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలకు సిద్ధమవుతున్నారు.దీంతో బజార్ మొత్తం ఒక ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది.పూల రేకుల పరిమళం కొనుగోలు దారుల రద్దీ,వ్యాపారుల కేకలు అన్ని కలగలిసి బెల్లంపల్లి బజార్‌ను ఒక పండుగ ప్రాంగణంలా మార్చేశాయి.

## “ఫ్యామిలీ డే” బతుకమ్మ ఆట పాట సంబరాలను విజయవంతం చేయండి..



**పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్**

**మందమర్రి,సెప్టెంబర్20(సూర్యరేఖ)** సింగరేణి ఆద్వర్యంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు పట్టణం లోని సిఈఆర్ క్లబ్ లో “ఫ్యామిలీ డే”బతుకమ్మ ఆట పాట సంబరాలను నిర్వహించబడుతుందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ తెలిపారు.పట్టణంతో పాటు పరిసర ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్.శ్యాంసుందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇది కుటుంబ సభ్యులందరిని, మహిళలు,పిల్లలను ఏకం చేసే ఒక సామాజిక ఉత్సాహం అని,ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,గౌరవ అతిధిగా సింగరేణి ఏరియా సేవా అధ్యక్షురాలు వాణి రాధాకృష్ణ,లు హాజరుకానున్నారని తెలిపారు.ఈ ఫ్యామిలీ డే ఆటపాట వేడుక కార్యక్రమంలో ఆరుగురికి మించకుండా గ్రూప్ డాన్సులు,బాల్ ఇన్ బాస్కెట్ (కపుల్ గేమ్),ఉత్తమ బతుకమ్మలకు (మొదటి,రెండవ,మూడవ బహుమతులు),గ్లాస్ ఆన్ హెడ్,మ్యూజికల్ బాల్ నిర్వహించబడునని తెలిపారు.ఈ పోటీలలో ఉద్యోగుల సతీమణి,వారి పిల్లలు,సింగరేణి సేవా సమితి మెంబర్స్,లేడీస్ క్లబ్ మెంబర్స్,పట్టణ మహిళలు పట్టణ పరిసర గ్రామాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ కోరారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,